అవార్డుల ప్రదానోత్సవం



మురళీధర్‌రెడ్డికి సేవారత్న అవార్డుతో సత్కరిస్తున్న దృశ్యం

సుల్తాన్‌బజార్: మెట్రో టీవీ, ట్రి నెట్ లైవ్ టీవీ వారి ఆధ్వర్యంలో మల్టీ టాలెంట్ స్టార్ అవార్డుల ప్రదానోత్సవం కింగ్ కోఠిలోని తెలంగాణ సారస్వత కళా పరిషత్‌లో నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె.మురళీధర్‌రెడ్డికి సేవారత్న అవార్డుతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..సేవా కార్యక్రమాలు చేసిన వారిని ప్రోత్సహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని ఇలాంటి కార్యక్రమాలకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మెట్రో టీవీ డైరెక్టర్ జయప్రద, బిగ్ బాస్ విన్నర్ పల్లవీప్రశాంత్, దైవజ్ఞశర్మ, యూ ట్యూబ్ కమీడియన్ లక్ష్మీశ్రీనివాస్, సినీనటులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు చేపట్టాలి



హకీంపేట్ నాలాను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కౌసర్ తదితరులు

గోల్కొండ: బుల్కాపూర్ నాలాతో పాటు ఇతర నాలాలను వెంటనే పరిశీలించి పూడికతీత పనులు చేపట్టాలని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. శుక్రవారం ఆయన ఎస్ఎన్‌డీపీ ఈఈ కోటేశ్వర్‌రావు తదితరులతో కలిసి నాలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హకీంపేట్ మీదుగా ప్రవహించే బుల్కాపూర్ నాలా ప్రతియేటా వర్షా కాలంలో పొంగిపొర్లుతూ వేలాది కుటుంబాలను ఇబ్బందులు పెడుతుందన్నారు. వెంటనే ఈ నాలాలో పూడికతీత పనులు చేపట్టి నాలాకు ఇరువైపులా గట్టి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట ఈఈ రెడ్డి, ఇతర ఎస్ఎన్‌డీపీ అధికారులు, కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, నాయకులు హారూన్‌ఫరాన్, ఏకే పఠాన్ తదితరులున్నారు.

బక్రీద్‌కు సర్వం సిద్ధం

- పాతబస్తీలో మొదలైన బక్రీద్ సందడి
- జోరుగా మేకలు, పొట్టేళ్ల విక్రయాలు
- సామూహిక ప్రార్థనలకు ముస్తాబైన మీరాలం ఈద్గా, మక్కా మసీదు
- మీరాలం ఈద్గా రోడ్డులో కొనసాగనున్న ట్రాఫిక్ ఆంక్షలు



పాతబస్తీలో ఖుర్బానీకి సిద్ధంగా ఉన్న మేకలు, పొట్టేళ్లు

చార్మినార్: బక్రీద్‌ను పురస్కరించుకొని నిర్వహించే సామూహిక ప్రార్థనలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మీరాలం ఈద్గాను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రభుత్వం తరఫున ఇప్పటికే తగిన ఏర్పాట్లు జరిగినట్లు నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ సంబంధిత ప్రభుత్వ ఉన్నతాధికారులతో పాటు మత పెద్దలతో నిర్వహించిన కో ఆర్డినేట్ మీటింగ్‌లో స్పష్టం చేశారు. ఇక సామూహిక ప్రార్థనల కోసం మీరాలం ఈద్గాతో పాటు మాదన్నపేట్ ఈద్గాలో వక్ఫ్‌బోర్డు ఆధ్వర్యంలో షామియానాలు వేసి జానిమాస్‌లు ఏర్పాటు చేశారు. దక్షిణ మండలంలోని 800 మంది సిబ్బందితో పాటు 11 ప్లాటూన్ల టీఎస్ఎస్‌పీ, ఏఆర్ పోలీసులు, 103 మంది పీసీలు, 14 మంది ఎస్ఐలు, ఏడుగురు సీఐలు, ఆరుగురు డీఎస్పీలతో అదనపు బందోబస్తు కొనసాగనుందని దక్షిణ మండలం పోలీసు అధికారులు తెలిపారు. మీరాలం ఈద్గాలో జరిగే సామూహిక ప్రార్థనల సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగనున్నాయి.

అవసరం మేరకే ట్రాఫిక్ డైవర్షన్..



మీరాలం ఈద్గాలో ఉదయం జరిగే సామూహిక ప్రార్థనల సందర్భంగా అటువైపు నుంచి రాకపోకలు సాగించే వాహనదారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశాం. కొంత సమయం వరకే ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగనున్నాయి. రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశాం. విధినిర్వహణలోని తమ సిబ్బందితో వాహనదారులు సహకరించాలి.

– వెంకటేశ్వర్లు, నగర ట్రాఫిక్ డీసీపీ–3

సందడిగా పాతబస్తీ..

బక్రీద్‌కు అవసరమైన గొర్రెలు, మేకలను ఖరీదు చేస్తుండడంతో పాతబస్తీ సందడిగా మారింది. డబీర్‌పురా, చంచల్‌గూడ, పురానీహవేలీ, మీరాలం మండి, మొఘల్‌పురా, రెయిన్‌బజార్, చాంద్రాయణగుట్ట, బహదూర్‌పురా, చార్మినార్, పేట్ల బురుజు, పురానాపూల్, బార్కాస్, యాకుత్‌పురా తదితర ప్రాంతాలు వినియోగదారులతో కిక్కిరిసిపోతున్నాయి. ఎక్కడ చూసినా రోడ్డుకు ఇరువైపులా తాత్కాలిక గూడారాలు కనిపిస్తున్నాయి.

మేకల మండి కిటకిట..

జియాగూడ: నేడు బక్రీద్ కావడంతో జియాగూడ మేకల మండిలో పెద్ద ఎత్తున ఇతర రాష్ట్రాల నుంచి గొర్రెలు, మేకలు దిగుమతి అవుతున్నాయి. మండిలోనే కాకా పరిసర ప్రాంతాలైన పురానాపూల్, జియాగూడ రోడ్డు, వంద ఫీట్ల జాతీయ రహదారి, కేసరి హనుమాన్ చౌరస్తా, గిరికపల్లి, రామ్‌సింగ్ పురా, మొగల్‌కా నాలా, తదితర ప్రాంతాల్లో మండికి గొర్రె మేకలు కొనుగోలు చేయడానికి వచ్చే వారిని అడ్డుకొని విక్రయాలు చేస్తున్నారు. దీంతో పరిసర ప్రాంతాలు రద్దీగా మారాయి. శుక్రవారం ఉదయం నుంచి ప్రారంభం అయినా విక్రయాలు రాత్రి తెల్లవారుజాము కూడా కొనసాగుతాయని వ్యాపారులు తెలియజేశారు.



ఆకట్టుకుంటున్న పొట్టేళ్లు



గోల్కొండ: మార్కెట్‌లో అమ్మకానికి పెట్టిన కొమ్ములు తిరిగే పొట్టేళ్లు అందరిని ఆకట్టుకుంటున్నాయి. నగర పరిసరాల్లో ఉన్న షీప్ ఫామ్స్ వారు ఈ పొట్టేళ్లను అమ్మకానికి పెట్టారు. వీటితో పాటు కశ్మీర్ జాతి పొట్టేళ్లు సైతం వివిధ ప్రాంతాల్లో అమ్మకానికి పెట్టారు. అయితే కొమ్ములు తిరిగిన పొట్టేళ్లు మార్కెట్‌లో అత్యధిక రేట్లు పలుకుతున్నాయి. 30 నెలల వయస్సు గల ఓ పొట్టేలు రూ.1.10 లక్షలు పలుకుతోంది. 22 నెలల వయస్సుగల మరో పొట్టేలు రూ.1.05 లక్షలకు అమ్ముడుపోయింది.

చేప ప్రసాదం పంపిణీ ఏర్పాట్ల పరిశీలన



చేప ప్రసాదం పంపిణీ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న డీసీపీ శిల్పవల్లి

గన్‌ఫౌండ్రీ: ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం పంపిణీ ఏర్పాట్లను సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి, అడిషనల్ డీసీపీ బి.ఆనంద్ పర్యవేక్షించారు. శుక్రవారం సాయంత్రం పలు శాఖల అధికారులతో కలిసి ఎగ్జిబిషన్ గ్రౌండ్ నలుమూలలా వారు పర్యటించారు. డీసీపీ, అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ..ఆదివారం చేప ప్రసాద ప్రారంభానికి పోలీస్ శాఖతో పాటు మిగతా ప్రభుత్వ శాఖలన్నీ సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నాయన్నారు. పలు స్వచ్ఛంద సంస్థలు అల్పహారాలు, భోజనాలు ఏర్పాటు చేస్తున్నాయన్నారు. రాష్ట్ర మత్స్య శాఖ 1.50 లక్షల చేప పిల్లలను చేపప్రసాద పంపిణీకి అందుబాటులో ఉంచిందని వివరించారు. ఈ పర్యవేక్షణలో అబిడ్స్ ఏసీపీ ప్రవీణ్‌కుమార్, బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ భరత్‌కుమార్, తహసీల్దార్, మన్నె రవికుమార్, ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

8, 9వ తేదీలలో చేప ప్రసాదం పంపిణీ



సాయికుమార్

చేప ప్రసాదాన్ని నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఈ నెల 8, 9వ తేదీల్లో పంపిణీ చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తెలిపారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఆస్తమా రోగుల కోసం బత్తిని కుటుంబ సభ్యులు 175 ఏళ్ల నుంచి చేప ప్రసాదం ఇవ్వడం జరుగుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో చేప ప్రసాదాన్ని ప్రత్యేక ప్రణాళికతో గతంలో కంటే ఎక్కువ క్యూలైన్లు ఏర్పాటు చేసి వివిధ సంస్థల ద్వారా పంపిణీ జరిగేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. 8న శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా చేప ప్రసాదం పంపిణీ ప్రారంభమవుతుందని, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్‌తో పాటు మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ హాజరుకానున్నట్లు తెలిపారు.

గౌలిపురాను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి

గౌలిపురా: గౌలిపురాను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ ఆలే భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం హనుమాన్‌నగర్ ఫేజ్–2లో రూ.9 లక్షలతో, జగదీష్ మందిర్ ప్రాంతంలో రూ.2.90 లక్షలతో, కృష్ణారెడ్డినగర్‌లో రూ.7.80 లక్షలతో సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..డివిజన్‌లో దశల వారీగా తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల నిర్మాణ కోసం కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలున్నా..తన దృష్టికి తీసుకొస్తే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జమాల్‌పూర్ చంద్రశేఖర్, వికాస్, దాస్, నర్సింగ్, రవి, అశోక్, భానుప్రకాశ్, జి.రఘుకాంత్, ఆశీష్ దూబే, శివచంద్రగిరి, రమేశ్‌యాదవ్, సాకేత్, చిరంజీవి, పండరీనాథ్, పొన్న శ్రీనివాస్, బుల్లెట్ శ్రీధర్ పాల్గొన్నారు.

వయసు ఆధారంగా పిల్లలకు ఆహారాన్ని ఇవ్వాలి



నాంపల్లి: శిశువు ఎదుగుదలకు తల్లి పాలు మాత్రమే సరిపోవని, తగిన ఆహారాన్ని వయసు ఆధారంగా ఇవ్వాలని నిలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయ్‌కుమార్ సూచించారు. శుక్రవారం నిలోఫర్ ఆసుపత్రిలో కాంప్లిమెంటరీ ఫీడింగ్ డే (జూన్ 6) పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన డాక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడారు. శిశువుకు ఘనాహారాన్ని పలుచగా అలవాటు చేయాలని సూచించారు. వయసు ఆధారంగా పిల్లలకు ఆహారాన్ని అందించాలని పేర్కొన్నారు. ఆహారాన్ని ఇచ్చేటప్పుడు శుచి, శుభ్రతను పాటించాలని కోరారు. నిల్వ చేసిన ఆహారాన్ని ఇవ్వకూడదన్నారు. మనమిచ్చే ఆహారంలో ఉగ్గు తయారీని తప్పనిసరి చేయాలని తెలిపారు. అనంతరం ఎన్ఆర్‌సీలో చేరిన పిల్లలకు ప్రత్యేక మిశ్రమాలు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుచిత్ర, డాక్టర్ వి.కె.కవిత, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ ఎస్.శ్రీకాంత్, డాక్టర్ సిద్ధార్థ, పోషకాహార నిపుణురాలు మధు పాల్గొన్నారు.

ముగిసిన అంతర్జాతీయ సదస్సు



ముగింపు సమావేశంలో ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ తదితరులు

అబిడ్స్: ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్ కంప్యూటర్‌లో సహకార పరిశోధన ప్రాముఖ్యత ఎంతో అవసరమని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ అన్నారు. మెథడిస్ట్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ రీసెంట్ అడ్వాన్స్‌మెంట్ ఇన్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ సాఫ్ట్ కంప్యూటరింగ్‌పై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సును తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణారెడ్డి కళాశాల కరస్పాండెంట్ కె.కృష్ణారావుతో కలిసి ప్రారంభించారు. అంతర్జాతీయ సదస్సుకు అధ్యాపకులు, విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించిందని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ లక్ష్మీపతిరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభు, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ లావణ్య పాములపర్తి, ప్రొఫెసర్ ఎం.శారద, వరలక్ష్మి, కన్వీనర్ డాక్టర్ టి.ప్రవీణ్‌కుమార్, డాక్టర్ యు.మాయాలి, ఏఓ సచింద్రనాథ్ పాల్గొన్నారు.

ఉద్యోగులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



ముజీబ్ హుస్సేని

అబిడ్స్: ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని టీఎన్జీఓస్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం.ముజీబ్ హుస్సేని పేర్కొన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ..ఉద్యోగస్తులకు 2 శాతం డీఏ ప్రకటించడంపై ఆయన సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, త్రిసభ్య కమిటీ నవీన్ మిట్టల్ డీఎస్.లోకేష్ కుమార్, కృష్ణభాస్కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగస్తుల సమస్యలను కూడా టీఎన్జీఓస్ కేంద్ర సంఘం ఆధ్వర్యంలో దశల వారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎస్ఎం ముజీబ్ హుస్సేని తెలిపారు.

PUBLIC NOTICE

It is hereby informed to the General public that House 18-3-724, Laldarwaja, Chatrinaka, Hyderabad -500085 is belongs to ancestral property of my clients Kodutti Soujanya, W/o. Late. Kodutti Manik Rao and their children Nayyan Sai & Naitik Sai. No one including their grand parents K. Andalamma & K. Yadaiah have no absolute ownership rights to sale the above said house.

If anybody purchased the said house they shall be liable for all future consequences and costs thereof

Sd/- Ogirala Ramesh, Advocate
O/o. 3-14-16, Srinivasapuram,
Ramanthapur, Hyderabad-500013
Mobile No.9246153208